రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

- డెంగ్యూ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జిల్లా కేంద్రంలోని పీఎస్ నగర్ పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 13: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని పీఎస్ నగర్‌లో గల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానకు వస్తున్న రోగుల సంఖ్య, వైద్యం అందిస్తున్న విధానం, ఎన్ని శాంపిల్స్ సేకరిస్తున్నారు, తదితర అంశాలను మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్య సేవలు అందిచడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. రోగులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డెంగ్యూ వ్యాధికి సంబంధించిన ఎన్ని కేసులు నమోదయ్యాయి, ఎంత మంది మెరుగయ్యారు అనే వివరాలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న ఏఎన్ ఎంలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇక్కడ మెడికల్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, తదితరులున్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు పంపిస్తున్న విద్యార్థులు

తెలంగాణ చౌక్, ఆగస్టు 13: మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ను విడుదల చేయాలని వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం సీఎం రేవంత్‌కు పోస్టు కార్డులు పంపించారు. జిల్లా కేంద్రంలోని వికాస్ డిగ్రీ కళాశాల 500 మంది విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థులు పోస్టుకార్డులను ఆఫీస్‌లోని పోస్టుబాక్స్‌లో వేశారు.

సిరిసిల్ల సబ్ రిజిస్ట్రార్‌లో నిలిచిన రిజిస్ట్రేషన్లు

- ట్రాన్స్‌ఫార్మర్‌పై పిడుగుపాటుతో కాలిపోయిన కార్యాలయం సీపీయూ, బోర్డులు
- దస్తావేజు కార్యాలయాల్లోని కాలిన ఫ్యాన్లు, సీపీయూలు
- రెండు రోజులుగా ఆగిన రిజిస్ట్రేషన్లు

ఖాళీగా రిజిస్ట్రేషన్ విభాగం

కాలిపోయిన సీపీయూ,ఎస్ఎంబీఎస్ బోర్డు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 13: సిరిసిల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సోమవారం తెల్లవారుజామున కార్యాలయం సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ మీదు పిడుగుపాటుతో కార్యాలయంలోని సీపీయూ, ఎస్ఎంబీఎస్ బోర్డు కాలిపోయాయి.దీంతో సోమవారం నుంచి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. కార్యాలయంతోపాటు సమీపం దస్తావేజు కార్యాలయాల్లోనూ సీపీయూ, ఫ్యాన్లు కాలిపోయాయి. మంగళవారం సీపీయూ మరమ్మతులు చేయగా, ఎస్ఎంబీఎస్ బోర్డు సైతం కాలిపోవడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సంబంధిత సీపీయూ, ఎస్ఎంబీఎస్ బోర్డును హైదరాబాద్ నుంచి తీసుకురావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కాగా రెండు రోజులుగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో వచ్చిన వారు నిరాశతో తిరిగి వెళ్లారు. రిజిస్ట్రేషన్లు త్వరగా జరిగేలా చూడాలని కోరుతున్నారు.

కేటీఆర్‌ను కలిసిన నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 13: గుండారం మాజీ సర్పంచ్ భూక్యా శంకర్‌నాయక్ మంగళవారం టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. ఈనెల 18న తన కొడుకు వివాహానికి హాజరుకావాలని ఆహ్వానిస్తూ వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే గొల్లపల్లికి చెందిన మర్రి వెంకట్‌రెడ్డి, కుమారుడు అనిల్‌రెడ్డి పెళ్లి పత్రికను ఇచ్చి ఆహ్వానించారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, భూక్య గణేశ్, అంజిరెడ్డి, ప్రశాంత్ ఉన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

ముస్తాబాద్, ఆగస్టు 1 : ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో 'ఆయుష్' ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇక్కడ హోమియో వైద్యులు, మెడికల్ ఆఫీసర్ శశిప్రభ వృద్ధులకు వైద్య చికిత్సలు అందించారు. కీళ్లనొప్పులు, మధుమేహం, బీపీ, మలబద్దకం, దమ్ము, దగ్గు, నరాలకు సంబంధించిన వాటిపై పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి శశిప్రభ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ తిరుపతి, ఫార్మసిస్ట్ రాజేశ్, ప్రవీణ్, రజిత, రమ్య, సిబ్బంది లక్ష్మయ్య, ఏఎన్ఎం శారద, జలేంద్ర, ఆశ కార్యకర్త అనిత, కవిత, గంగవ్వ, సంధ్య, విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిప్పర్ల యజమానులపై కేసు నమోదు

నమస్తే ఎఫెక్ట్

కోనరావుపేట, ఆగస్టు 13: నకిలీ పత్రాలను సృష్టించి నిమ్మపల్లి నుంచి సిద్దిపేటకు ఇసుక తరలిస్తున్నారని నమస్తే తెలంగాణ దినపత్రికలో 'గుట్టుగా ఇసుక అక్రమ రవాణా' అనే శీర్షికన కథనం ప్రచురితం కాగా పోలీసులు స్పందించారు. ఈమేరకు ఎస్ఐ శేఖర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మల్కపేట రిజర్వాయర్ నుంచి నిమ్మపల్లి మూల వాగు ప్రాజెక్టు వేస్తున్న లిఫ్ట్ పనుల వద్ద ఉన్న ఇసుక డంప్‌ను అనుమతి లేకుండా టిప్పర్లను తరలిస్తున్నారని చెప్పారు. రవాణా చేస్తున్న టిప్పర్ల కాగితాలను పరిశీలించి, సరిగా లేకపోవడంతో టిప్పర్ల యజమానులపై కేసు నమోదు చేశామన్నారు. తప్పుడు పత్రాలు సృష్టించి రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వడ్డీలతో వేధిస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు

- ఐద్వా జిల్లా కార్యదర్శి విమల

సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి విమల

కలెక్టరేట్, ఆగస్టు 13 : మైక్రో ఫైనాన్స్ రుణాలు తీసుకున్న ప్రజల నుంచి అధిక వడ్డీ వసూలు చేస్తూ తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని ఐద్వా జిల్లా కార్యదర్శి విమల తెలిపారు. ఈ మేరకు మంగళవారం సిరిసిల్ల బీవైనగర్‌లోని అమృతలాల్ శుక్లా కార్మిక భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఐద్వా ఆధ్వర్యంలో మైక్రో ఫైనాన్స్ రుణాలపై వారం రోజులు సర్వే నిర్వహించామని తెలిపారు. జిల్లాలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు సుమారుగా 16 నుంచి 20 వరకు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ మూతపడడం వల్ల ఈ సమస్య ఇంకా తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. వారం వారం డబ్బులు వసూలు వసూలు చేస్తున్న సందర్భంగా ఒక గంట ఆలస్యమైన కూడా వారిని వారి వద్దనే కూర్చోబెట్టుకొని డబ్బులు ఇచ్చే వరకు వదలకుండా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైక్రో ఫైనాన్స్ దారుణాలు రోజురోజుకూ తీవ్రంగా పెరిగిపోతున్నాయన్నారు. పనిలేక పస్తులుంటున్న కార్మికులు మైక్రోఫైనాన్స్ వాళ్లకు భయపడి ఇంట్లో ఉన్న వస్తువులన్నీ అమ్మి మరీ కడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే సిరిసిల్ల, వేములవాడలో ఉన్న మైక్రో ఫైనాన్స్‌లపై చర్యలు తీసుకోవాలన్నారు. అప్పు తీసుకున్న వారిని వేధదించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సురం పద్మ. కోడం లలిత, బసవరాజు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

16న టెక్స్‌టైల్ పార్క్ బంద్

- కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఒక రోజు దీక్ష
- పవర్‌లూం వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ

టెక్స్‌టైల్ పార్క్ లో సమావేశంలో మాట్లాడుతున్న పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమణ

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 13: ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ఉపాధి కల్పించాలని, యారన్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 16న టెక్స్‌టైల్ పార్క్ బంద్ చేసి, పార్క్ గేటు ఎదుట దీక్ష చేపట్టనున్నట్టు సీఐటీయూ తెలంగాణ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి టెక్స్‌టైల్ పార్క్‌లోని కార్మికులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి శివారులోని టెక్స్‌టైల్ పార్క్ క్యాంటీన్ ఆవరణలో యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి కోడం రమణ హాజరై మాట్లాడారు. టెక్స్‌టైల్ పార్క్‌లోని పరిశ్రమలు నడవక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, మరోవైపు బతుకమ్మ చీరలకు సంబంధించి 10శాతం యారన్ సబ్సిడీ ఇవ్వడం లేదని ఆరోపించారు. చేనేత జౌళిశాఖ అధికారులు, కలెక్టర్, హైదరాబాద్‌లోని చేనేత జౌళిశాఖ కమిషనర్లను కలిసి పలుమార్లు వినతి పత్రం అందించామని, అయినప్పటికీ యారన్ సబ్సిడీ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆర్డర్లు వచ్చినప్పుడు మాత్రమే యాజమానులు పరిశ్రమలు నడిపిస్తున్నారని, లేకపోతే బంద్ పెడుతున్నారని వాపోయారు. సరైన ఉపాధి లేక ఇబ్బందిపడుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమావేశంలో అక్కల శ్రీనివాస్, గడ్డం రాజశేఖర్, కారంపురి మహేశ్, మేఘు ఆంజనేయులు, గోవిందు నాగయ్య, గోనె నరేశ్, పులి రమేశ్, కూచన రాజేశ్, శ్రీకాంత్, సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రభాకర్, సంపత్, ఆంజనేయులు, గణేశ్, రాజేంద్రప్రసాద్, సాయి, జగదీశ్, కిషన్, భూమయ్య, వెంకటేశ్, నరహరి ,రాజశేఖర్ ఉన్నారు.

ఒంటరితనంతో వృద్ధుడి ఆత్మహత్య

ఎలారెడ్డిపేట, ఆగస్టు 13: ఒంటరితనంతో మనస్తాపం చెంది వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కోరుట్లపేటకు చెందిన కొప్పు శంకరయ్య(65) 30ఏళ్ల నుంచి భార్యాపిల్లలకు దూరంగా ఉంటున్నాడు. జల్సాలతో ఆస్తులన్నీ కరిగిపోగా చివరకు ఎవరూ తన వద్ద లేక పోవడంతో మనస్తాపం చెందాడు. మంగళవారం శంకరయ్య ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు తలుపు పగలకొట్టి చూశారు. శంకరయ్య మృతదేహం తాడుకు వేలాడుతూ కనిపించింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు.

ఆర్థిక ఇబ్బందులతో మరొకరు..

బోయినపల్లి, ఆగస్టు 13: బోయినపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన మల్కాపురం రాజయ్య(60) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ పృథ్వీధర్ గౌడు తెలిపారు. కోరెం గ్రామానికి చెందిన రాజయ్య కుటుంబ అవసరాల కోసం అప్పులు చేయగా అవి తీర్చే మార్గం కనిపించక పోగా సోమవారం ఇంటి నుంచి వెళ్లి స్థానిక కొండ పోచమ్మ ఆలయం గుట్ట చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య రాధ (55) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇల్లంతకుంట, ఆగస్టు 13 : మండల కేంద్రంలోని 33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమతుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు ప్రసారం నిలిపివేస్తామని ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్ఆర్ఆర్ జలాశయంలో 16.20 టీఎంసీలు

బోయినపల్లి, ఆగస్టు 13: బోయినపల్లి మండలం మాన్వాడ ఎస్సారార్ జలాశయంలో మంగళవారం 16.20 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్లు జలాశయం ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్ నుంచి వరద కాలువ ద్వార 3,150 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 6,610 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో వెళ్తున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఈ మేరకు జలాశయ సామర్థ్యానికి 27.54 టీఎంసీలకు గాను 16.20 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్లు వారు తెలిపారు.

సబ్ స్టేషన్ కోసం స్థల పరిశీలిన

వేములవాడ రూరల్, ఆగస్టు 13: వేములవాడ మండలం రుద్రవరం గ్రామానికి మంజూరైన విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం స్థలాన్ని వేములవాడ రూరల్ తహసీల్దార్ సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా రుద్రవరం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో గతంలో కేటాయించిన స్థలాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు తహసీల్దార్‌కు వివరించారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని గ్రామస్తులు సూచించారు. ఆర్‌అండ్ ఆర్ కాలనీలో గతంలోనే ప్రభుత్వం సబ్‌స్టేషన్ కోసం భూమిని కేటాయించిందని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం స్థలాన్ని పరిశీలించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిల్లి కనుకయ్య, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, స్వామి, కనుకయ్య, భూమయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బాలుడిపై కుక్క దాడి

చందుర్తి ఆగస్టు13 : అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లిన ఓ బాలుడిపై కుక్క దాడి చేసిన సంఘటన బండపల్లి గ్రామంలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం, చందుర్తి మండలం బండపల్లి కటకం హరిత తన కుమారుడు అరుష్‌ను మంగళవారం ఉదయం అంగన్‌వాడీ కేంద్రానికి పంపింది. అంగన్వాడీ కేంద్రంలో అరుష్ మూత్రశాలకు వెళ్లగా అక్కడే ఉన్న కుక్క ఒక్కసారిగా బాలుడిపై దాడిచేసి చెవి ప్రాంతంలో తీవ్రంగా గాయపరిచింది. గాయపడ్డ బాలుడిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి సిరిసిల్లకు తరలించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.

అటవీ భూమిని సాగు చేసిన వారిపై చర్యలు

కోనరావుపేట, ఆగస్టు 13: అక్రమంగా అటవీ భూమిని సాగుచేయడంపై నమస్తే తెలంగాణ దినపత్రికలో 'అటవీ భూములపై అక్రమార్కుల కన్ను' అనే శీర్షిక ప్రచురితం కాగా అటవీశాఖ అధికారులు స్పందించారు. ఈమేరకు డీఎఫ్‌వో బాలమణి శివంగాళపల్లి గ్రామంలోని అటవీ ప్రాంతంలో పర్యటించి చదును చేసిన అటవీ భూమిని పరిశీలించారు. భూమిని సాగు చేసిన వారి వివరాలపై ఆరా తీశారు. చెట్లు నరికి భూమిని చదును చేసిన పలువురు వ్యక్తులపై కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదైనట్లు తెలిపారు. అటవీ భూములు అక్రమంగా సాగుచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహిళను వేధించిన ఒకరి అరెస్ట్

కోనరావుపేట, ఆగస్టు 13: మహిళను వేధించిన ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు. వేములవాడ మండలం అచన్నపల్లికి చెందిన గాధర్ల సంతోష్ కోనరావుపేట మండలంలోని మహిళన వేధించగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. మహిళలను, మైనర్లను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రకటన

శ్రీ చంద్రగిరి రామచంద్రం తండ్రి. లక్ష్మినర్సయ్య, ఇంటి నెం. 4-13, మర్రిపల్లి గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్లా జిల్లా నివాసి యగు మా యొక్క క్రయింటు, వేములవాడ పట్టణంలో గల ఫ్లాటు నెం. 21 & 22 సర్వే నెంబర్ 1786 గలది, శ్రీమతి నాగారం రేణుక భర్త: శ్రీనివాస్, ని॥ జోగాపూర్, మండలం చందుర్తి గారి నుండి రిజిష్టర్డ్ దస్తావేజు నెం. 8061/2023, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, వేములవాడ ద్వారా ఖరీదు చేసినారు.

అట్టి ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నెం. 6694/2013, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, వేములవాడ బాపతుది ప్రయాణ సమయంలో పోయినది. పోలీసు కార్యాలయంలో ఫిర్యాదు చేసినను లభ్యం కాలేదు.

సదరు చంద్రగిరి రామచంద్రం గారు అట్టి స్థలంలో ఇల్లు నిర్మాణం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జాతీయ, సహకార, తదితర బ్యాంకులలో రుణం పొందుటకు సదరు బ్యాంకులను సంప్రదించుచున్నారు.

కావున ఎవరికైనా తప్పి పోయిన ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నెం. 6694/2013 విషయంలో ఏమైనా అభ్యంతరం, తగాదాలు ఉన్నచో ఇట్టి ప్రకటన వెలువడిన వారం (7) దినములలోగా నాకు తగు ఆధారములతో తెలుప గలరు. లేని యెడల సదరు చంద్రగిరి రామచంద్రం గారు బ్యాంకులలో అప్పు పొందుటకు ధరఖాస్తు చేసుకొనును, తదుపరి వచ్చిన అభ్యంతరములు పరిగణలోనికి తీసుకోబడవు.

తేది: 13-08-2024

ఇట్లు: సం/- **ఎస్. మోహన్ కుమార్,** అడ్వకేట్
సిరిసిల్ల. సెల్: 94401 46081.

ఆదర్శ పాఠశాలలో బదిలీలు చేపట్టాలి

ఇల్లంతకుంట, అగస్టు 13 : మండలంలో రహీంఖాన్‌పేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో ప్లకార్డులతో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్ఎంఎస్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బెజగం సురేశ్ మాట్లాడుతూ, ఈ నెల 21న ధర్నా చౌక్‌లో చేసే నిరాహార దీక్షకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఇక్కడ టీఎస్ ఎంఎస్‌టీఎఫ్ బాధ్యులు, ప్రిన్సిపాల్ మధూకర్, ఉపాధ్యాయులు వెంకన్న, వేణు, మురళీ కృష్ణ, వెంకన్న, రాజు, రోజా రమణి, సాంబయ్య, తదితరులున్నారు.

ఎస్‌జీటీల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 13: ఎస్జీటీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, కార్యదర్శి నారాయణ కోరారు. మంగళవారం తంగళ్లపల్లి మండలంలోని పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడ్జెట్‌లో విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించక పోవడంతో ఆశించిన ఫలితాలు సాధించలేమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బూట్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ఆసాని అనిల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మీస రవి,ఉపాధ్యాయులున్నారు.

హైదరాబాద్‌కు తరలిన ఎమ్మార్పీఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 13: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హైదరాబాద్‌కు వి చ్చేయడంతో ఎమ్మార్పీఎస్ నేతలు భారీగా తరలివెళ్లా రు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నేతలు ప్రత్యేక వాహనంలో తరలివెళ్లారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి బొల్లారం చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ నేతలు తరలివెళ్లారు. జిల్లా కోకన్వీనర్ పసుల కమలాకర్, తాండ్రాల తిరుపతి, బొల్లి కరుణాకర్, సుధాక ర్, మధుసూదన్, రాజు, జీవన్, సంతోష్, దేవయ్య, చుంచు దేవయ్య, స్వామి, నాగరాజు, శ్రీనివాస్,లింగ య్య, పూర్ణచందర్, రాజయ్య, ఎల్లయ్య, పోచయ్య, కిష్ట య్య రమేశ్, కమాలాకర్ తదితరులున్నారు.

వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు

చందుర్తి,(రుద్రంగి) ఆగస్టు 13: రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల హాస్టళ్లోని విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. రుద్రంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం వారు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఇక్కడ వైద్య సిబ్బంది,ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలున్నారు.

నషా ముక్త్ భారత్‌కు కృషి చేయాలి

చందుర్తి, ఆగస్టు13: నషా ముక్త్ భారత్‌కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఎస్ఐ బాబు, సతీశ్ అన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం మంగళవారం మండలంలోని నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు చెడు వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించారు. రాష్ట్రస్థాయిలో సిరిసిల్ల జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులతోప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ అధ్యాపకులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

ముస్తాబాద్, ఆగస్టు 13 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పోత్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గీతాంజలి విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలపై అవగాహన

వేములవాడ రూరల్, ఆగస్టు 13: పోస్ట్ ఆఫీస్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో పోస్ట్ ఆఫీస్ పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు తక్కువ ప్రీమియంతో పోస్టల్ బీమాలు చేరవచ్చన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభాలు ఉన్నాయన్నారు. గ్రామీణ తపాలా బీమా యాక్సిడెంట్ ప్రమాద బీమా లాంటి పథకాలు గ్రామీణ ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటాయన్నారు. ప్రతి ఇంటికీ ఒక పాలసీ చేసి సంపూర్ణ బీమా గ్రామంగా చేసుకోవాలని సూచించారు. వట్టెముల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజును శాలువాతో సన్మానించారు. ఇక్కడ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఎంవో దాది మల్లేశం, బ్రాంచ్‌పోస్ట్ మాస్టర్లు, సిబ్బంది ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

వేములవాడ రూరల్, ఆగస్టు 13: వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట రైతువేదికలో ఆయిల్‌పామ్, మొక్కజొన్న పంటలో సమగ్ర యాజమాన్యం, వివిధ పంటల్లో పురుగుమందుల అవశేషాలపై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించినట్లు జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యాన వన శాఖాధికారి ఆర్ లత, లోకేశ్, సందీప్, నితీష్, రైతులు పాల్గొన్నారు.

రైతు వేదికలో 'రైతు నేస్తం'

గంభీరావుపేట, ఆగస్టు 13: మండలంలోని నర్మాల రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన క్లస్టర్ పరిధి రైతులకు శాస్త్రవేత్తలు ఆయా పంటల సాగుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవోలు ప్రవీణ్, రాకేశ్, సాయి, అనూష, రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

బోయినపల్లి, ఆగస్టు 13: స్తంభంపల్లిలో మంగళవారం కరీంనగర్‌కు చెందిన ఓ ప్రైవేట్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో పలువురికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. ఇక్కడ దవాఖాన వైద్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మిపతి గౌడ్, మాజీ సర్పంచ్ జ్యోతి, నాయకులు కరుణాకర్, మాజీ వార్డుసభ్యులున్నారు.

వయస్సు నిర్ధారణ పరీక్షలు సరికాదు

వేములవాడ, ఆగస్టు13: కొన్న